01ATP17F_01ATP17F.qxd 17-07-2023 PM 11:01 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 18 జూలై 2023 పేజీలు : 04



## ఎస్కేయూలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్

**ఎస్కేయూ,జూలై 17,ప్రభాతవార్త**

శ్రీ కృష్ణదేవరాయల యూనివర్శిటీలో వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర గవర్నర్ ఎస్,అబ్దుల్ నజీర్ ప్రారంభించారు.సోమవారం ఉదయం ముందుగా యూనివర్శిటీ ప్రాంగణంలో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి రాష్ట్ర గవర్నర్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం అకడమిక్ బ్లాక్‌ను,నూతనంగా నిర్మించిన రోడ్డను,మెన్స్ బాలుర హాస్టల్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యం.గౌతమి,ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి,రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ,జడ్పి సిఈఓ భాస్కర్‌రెడ్డి,యూనివర్శిటీ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్

# అట్టహాసంగా ఎస్కేయూ స్నాతకోత్సవం

- ❖ విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం ❖ విద్యార్థులు సానుకూల మనస్తత్వంతో సవాళ్లను స్వీకరించాలి
- ❖ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సమర్థనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం
- ❖ 58 బంగారు పతకాలు,71 పీహెచ్డీ పట్టాలను విద్యార్థులకు అందజేసిన గవర్నర్
- ❖ మొత్తం 9150 పట్టాలు విద్యార్థులకు అందవేత

**ఎస్కేయూ,జూలై 17,ప్రభాతవార్త:**

శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీలో 21వ స్నాతకోత్సవం సోమవారం కన్నులపండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కులపతి హోదాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై అధ్యక్షత వహించారు.విశిష్ట అతిథిగా ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి,జిల్లా కలెక్టర్ యం.గౌతమి,ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి,సెంటర్ యూనివర్శిటీ విసి కోరీ,స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు మరియు దివ్యాఙ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహీత మహంతేష్,జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రంగజనార్థన్,యోగి వేమన యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్,జడ్పిచైర్మన్ బోయ గిరిజమ్మ,మాజి మంత్రి పల్లె రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ణ్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయ యూఇవర్శిటీలో 21వ స్నాతకోత్సవంలో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఎస్కేయూ నుండి గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న నేటి ముఖ్య అతిథి,వక్త డాక్టర్ మహంతేష్‌కి అభినందనలు.క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షుడిగా అతను దృష్టి లోపం ఉన్న యువ అటగాళ్లను క్రికెట్‌ను కెరీర్‌గా కొనసాగించమని ప్రొత్సహించాడు.దేశంలోనే అంధుల క్రికెట్‌కు మరింతగా అభివృద్ధి చెందడానికి మరియు మరింత గుర్తింపు పొందడానికి డాక్టర్ మహంతేష్ కృషి చేస్తున్నాడని కొనియాడారు.డీగ్రిలు పొందుతున్న విద్యార్థులందరికి హృదయపూర్వక అభినందనలు.ఇందుకు మీ కృషి,అంకితభావం,అంచలంచలమైన నిబద్దత మీ జీవితంలో ఈ కీలక క్షణానికి మిమ్మల్ని నడిపించాయన్నారు.విద్యార్థులు ఎన్నో రోజులు శ్రమించి సవాళ్లను అధిగమించి,మేధో పరిధులను విస్తరించి విజయవంతంగా పూర్తి చేశారన్నారు.విశ్వవిద్యాలయంలోని గ్రాడ్యుయేషన్‌లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు,అధ్యాపకులు అడ్మినిస్ట్రేటివ్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.విశ్వవిద్యాలయంలో మీరు పోందిన జ్ఞానం మరియు నైపుణ్యాలు నిర్ధ్దేశించిన ప్రాంతాలను నావిగేట్ చేయడానికి మరియు సమాజంలో సానుకూల ప్రభావాన్ని చూపడానికి మీకు సహాయపడతాయన్నారు.ఈ రోజు మీరు మీ డిగ్రీలను స్వీకరిస్తున్నప్పుడు ఇది మీ అభ్యాస ప్రయాణానికి ముగింపు కాదని,జ్ఞానం కోసం జీవితకాల అన్వేషణకు నాంది అని గుర్తించుకోవాలన్నారు.భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విజయాన్ని కేవలం భౌతిక సంపద లేదా వృత్తిపరమైన విజయాల ద్వారా కొలవబడదు.మీరు ఇతరుల జీవితాలను ఎలా స్పృశిస్తారు,మీ చుట్టూ ఉన్న వారికి ఎలా ఉద్ధరిస్తారు,మీరు ఎలా సహకరిస్తారనే దానిపై నిజమైన విజయం ఉంటుంది.మానవాళి పురోగతికి అని అన్నారన్నారు.

### మహంతేష్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసిన గవర్నర్

క్రికెట్ అసోసియేషన్ ఫర్ ది బ్లైండ్ ఇన్ ఇండియా అధ్యక్షులు,స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు గ్రహిత దివ్వాఙ్ఞాన ఎంపవర్మెంట్ అవార్డు గ్రహిత,సమర్థనం సంస్థ వ్యవస్థాపకుడు మహంతేష్‌కు వర్శిటీ డాక్టరేట్‌ను రాష్ట్ర గౌవర్నర్ అందజేశారు. శ్రీ కృష్ణదేవరాయ యూఇవర్శిటీలో 21వ స్నాతకోత్సవం సందర్భంగా ఎస్కేయూ పరిధిలో 2022 సంవత్సరంలో డిగ్రీలో పూర్తి చేసుకున్న 9150 మందికి పట్టాలను అందజేశారు.పీజీ,ఎంఫిల్,పిహెచ్డీ పూర్తి చేసిన 1143 మందికి పట్టాలను అందజేశారు.పీజీలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 57 మంది విద్యార్థులకు పథకాలు అందజేయగా,అందులో 39 బంగారు పతకాలు,12 మెమోరియల్ ప్రైజ్‌లు,2 నగదు పురస్కారాలు,4 యూనివర్శిటీ ప్రైజ్‌లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్‌కి శాలువా కప్పి ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి,ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి తదితరులు సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్కేయూ రిజిస్టర్ లక్ష్మయ్య,డిన్స్ నాగభూషనం రాజు,జీవి రమణ,శివకుమారి,ఎమ్మెల్సీ మంగమ్మ,రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ,రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత,డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్స్,యూనివర్శిటీ ప్రొఫెసర్లు,పట్టుభద్రులు తదితరులు పాల్గొన్నారు.























# ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచండి

**- రోజుకు లక్ష మంది ఉపాది కూలీల లక్ష్యాన్ని చేరుకోవాలి - జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబు**



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**శ్రీసత్యసాయిజిల్లా,జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో ప్రజల్లో సంతృప్తిస్థాయిని పెంచాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ నందు కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడినరసయ్య తదితర అధికారులు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలతో 260 అర్జీలను స్వీకరించారు. అనంతరం వీడియోకాన్ఫరెన్స్ ద్వారానిర్వహించినసమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన అర్జీలను ఎప్పకప్పుడు ఎలాంటి వాయిదా లేకుండా, అలసత్వం వహించకుండా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో సమస్యలపై సమావేశం నిర్వహించాలని సర్కులర్ జారీచేసిందని, ఈ నెల 14న పుట్టపర్తి నియోజకవర్గ సమావేశం నిర్వహించగా, 21వ తేది మడకశిర నియోజకవర్గంకు సంబంధించి వ్యవసాయ, ఇంజనీరింగ్ కళాశాల యందు అభివృద్ధిపనులపై జిల్లా ఇన్‌చార్జ్‌మంత్రి గుమ్మనూరు జయరం, ఎమ్మెల్యే తిప్పేస్వామిలు హాజరవుతారని, ఆయామండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, హౌసింగ్ తదితర శాఖల జిల్లా అధికారులు ఖచ్చితంగా హాజరుకావాలన్నారు. నాడు-నేడు, హౌసింగ్ గతంలో వర్షాల వల్ల నష్టపయోని పలు అంశాలపై చర్చించడం జరుగుతుందని, ఈ నెల 19వ తేది సాయంకాలం లోపు నియోజకవర్గ వివరాలు సిపిఓకు అందజేయాలన్నారు. ఎమ్మెల్యే లేవనెత్తిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, ఇందుకోసం అన్ని శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అలాగే ఉపాధి హామీ పనుల క్రింద నిర్దేశించిన లక్ష్య మంది ఉపాధి కూలీల లక్ష్యాన్ని చేరుకోవాలని, ప్రస్తుతం 65,000 మంది మాత్రమే ప్రతి రోజూ పనులకు వస్తున్నారన్నారు. ముఖ్యంగా రామగిరి, పెనుకొండ, రొద్దం తదితర మండలాల పరిధజలో లక్ష్యానికి 20%, చిలమత్తూరులో 25% మాత్రమే చేరకుంటున్నారని, మరింత పురోగతి చూపించాలన్నారు. లేబర్ మొబలైజేషన్, ప్లాంటేషన్, ఎస్‌సి,ఎస్‌టి ప్లాంటేషన్‌కు సంబంధించిఎక్కడా నుండి లక్ష్యానిట్న చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమం అన్ని మండలాల్లో బాగా జరుగుతోందని, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు సంబంధించి లక్ష్యాలకు ఒకటి కూడా తగ్గకుండా నిర్మాణాలు పూర్తీ చేయాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్టేజి మార్పు ఖచ్చితంగా జరగాలని, సెప్టెంబర్ 15 నాటికి పూర్తీ స్థాయిలో నిర్మాణాలు పూర్తయ్యేలా సర్పంచ్‌లు, ఎంపిటిసిలను ఎంపిడిఓలు ప్రేరణ ఇవ్వాలన్నారు.

## మినీ మేనిఫెస్టోలో పథకాలు

## వైసీపీకి నిద్ర లేకుండా చేస్తున్నాయి

**- వీటిని ఇంఇంటికీ చేర్చాల్సిన బాధ్యత మనదే**

**- రాప్తాడు టీడీపీ శ్రేణులకు పరిటాల సునీత దిశ నిర్దేశం**





మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, జులై 17 ప్రభాతవార్త బ్యూరో**

మహానాడు వేదికగా పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాలు వైసీపీనాయకులకు నిద్ర లేకుండా చేస్తున్నాయని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండల నాయకులతో సునీత సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, సెక్షన్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచులు, ఎంపిటిసిలు, మహిళలు, యువత, రాష్ట్ర పార్లమెంట్, నియోజకవర్గ కమిటీల నాయకులు, సాధికార కమిటీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. మహానాడులో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ సంక్షేమ పథకాల గురించి నాయకులు వివరించారు. మేనిఫెస్టో ద్వారా ఎవరెవరికీ ఏ విధంగా లబ్ధి చేకూరనుందని ఈ సందర్భంగా పరిటాల సునీత వివరించారు. మేనిఫెస్టోలో ప్రధానంగా ఉన్న ఆరు అంశాల గురించి వివరించారు. మహాశక్తి, యువగలతం, అన్నదాత, ఇంటింటికీ సురక్షిత మంచి నీరు, బిసిలకు రక్షణచట్టం, పూర్ టూ రిచ్ పథకాల గురించి కూలంకశంగా చెప్పారు. ఈ మినీ మేనిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు గ్రామగ్రామన ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్నారు.

02ATP27_02ATP27.qxd 17-07-2023 PM 10:31 Page 1



# అక్రమ ఇసుక మాఫియాను అరికట్టండి : రైతులు

### - చోద్యం చూస్తున్న అధికారులు



ఇటాచిని అడ్డుకున్న గ్రామస్తులు

**బొమ్మనహాళ్, జులై 17 ప్రభాతవార్త** : మండల పరిధిలోని లింగదహాల్ గ్రామ సమీపంలో గల వేదావతి నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇటాచిని గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కొంత మంది స్వార్థ పరులు వారి స్వలాభాల కోసం ఏకంగా ఇటాచీ సాయంతో ఇప్పటర్లలో ఇసుకను తరలిస్తున్నారని, వేదావతి నదిలో బోరుబావులు వేసుకుని వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులను కాపాడాలని వారు కోరారు. అసలే వర్షాలు లేక అరకొర పంటలతో రైతులు అల్లాడుతుంటే ఇసుక మాఫియా కన్ను వేదావతినదిపై పడి ఇసుకను తరలిస్తూ లక్షలు గడిస్తూ వారి స్వళాభాలకు, వారి జోబులు నింపుకుంటున్నారన్నారు. పట్టపగలే ఇటాచి సహాయంతో ఇసుకనుతరలిస్తుంటే మండలఅధికారులు కల్లు మూసుకుని చూసి చూడనట్లు వ్యవహరిస్తూ, మాఫియాకు అండగా నిలిచారని వారు అండగా నిలిచారు. తహశీల్దారుకు, ఎస్ఐకి రాత పూర్వకమైన అర్జీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## మాగ్రామాలకు బస్సు నడపండి : గ్రామస్తులు



ఆర్టిసి ఆర్ఎంకు అర్జీ ఇస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, జులై 17 ప్రభాతవార్త** : మండల పరిధిలోని అరెసముద్రం, ఉంతకల్లు గ్రామాలకు గతంలో ఆర్టిసి బస్సు నడిపేవారని విద్యార్థులకు, గ్రామస్తులకు సౌకర్యంగా ఉండేదని అకస్మాత్తుగా రెండు గ్రామాలకు ఆర్టిసి బస్సు నిలిపివేయడంతో ఇటు విద్యార్థులకు, గ్రామస్తులకు చాలా ఇబ్బంది కరంగా ఉందని వెంటనే ఆర్టిసి బస్సును మా గ్రామలకు నడపాలని సోమవారం అనంతపురం ఆర్టిసి ఆర్ఎంకు రాత పూర్వకమైన ఫిర్యాదు చేసినట్లు అరె సముద్రం సర్పంచు తిప్పేస్వామి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ..అరెసముద్రం గ్రామం నుంచి ప్రతిరోజు 60 మంది విద్యార్థులు కాలి నడకన 7 కిలోమీటర్లు మండల కేంద్రానికి చేరుకుంటున్నారని వారు అన్నారు. వృద్దులు, వికలాంగులు బాలింతలు, వారికి బళ్లారికి వెళ్లాలంటే చాలా కష్టంగా ఉందని ఉదయం, సాయంత్రం బస్సు నడిపి విద్యార్థులకు, గ్రామస్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని వారు అన్నారు. గ్రామం నుంచి ఆటోలు వెళ్లకుండా గ్రామస్తులంతా ఒక్కటై ఆటోలు నిలిపివేశామని ఆర్టిసి వారు స్పందించి మా గ్రామాలకు బస్సును నడపాలని వారు కోరారు.

## జీతాలు ఇవ్వలేదని ఆలయానికి తలుపులు వేసి అర్చకుడు నిరసన



నిరసన తెలుపుతున్న అర్చకుడు

**కంబదూరు, జూలై 17,ప్రభాతవార్త:** మండల కేంద్రంలో వెలసిన ప్రసిద్ధ కమల మల్లేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించే అర్చకులకు దేవోధయ శాఖ జీతాలు చెల్లించ పోవడంతో దేవాలయానికి తలుపులు పూసి వారు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ అర్యకుడు మంజునాథ్ మాట్లాడుతూ తమకు గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని ఇలా అయితే తమ కుటుంబాలను ఎలా బ్రతుకుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.అర్చకుల జీతాలు చెల్లించకుండా ఆలయ ఈఓ నిర్లంక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధను వ్యక్తం చేశారు.మండలంలో దేవోధయ శాఖ పరిధిలో కొనసాగుతున్న దేవాలయాల పరిస్థితి కూడా ఇదే విధంగా ఉందన్నారు.సంబంధింత అధికారులు స్పందించి తమకు రావాల్సిన వేతనాలను ఇప్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏజిఎస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణి



నోటు పుస్తకాల పంపిణి చేస్తున్న దృశ్యం

**కంబదూరు, జూలై 17,ప్రభాతవార్త:** మండలంలోని కర్తనపర్తి,డి.సి.పల్లి గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో 80 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు,ఆట సామాగ్రిని అందజేశామని అనంతపురం పట్టానానికి చెందిన ఏజిఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ప్రమీల సోమవారం మీడియాకు తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.మొక్కలను విరివిగా నాటి సంరక్షించి కలుషిత వాతావరణం లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.పక్షుల కోసం గూళ్లు ఏర్పాటు చేసి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నాగమణి, ఉపాధ్యాయులు నాగరాజు,బాలజీ,కేశవరెడ్డి,సంగప్ప.శ్రీనివాసులు,అరుణ పాల్గొన్నారు.

## పంచాయితీ మోటర్ కేబుల్,పైపులు, స్టాటర్ ఎత్తుకెళ్ళిన దొంగలు

**బ్రహ్మసముద్రం జూలై 17 ప్రభాతవార్త,** : మండలంలోని వేపులపర్తి, చెలిమేపల్లి గ్రామంలో మోటర్ కేబుల్,పైపులు,స్టాటర్ ఎత్తుకెళ్ళిన దొంగలు ప్రజల తాగునాటి అవసరాల కోసం పంచాయితీ బోర్‌లోని మోటర్ కేబుల్,పైపులు,స్టాటర్ ఎత్తుకెళ్లారని గ్రామ సర్పంచ్ తనయుడు మంజునాథ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు ఎత్తుకెళ్ళిన దొంగలను పట్టుకొని పిర్యాదు చేశారు.బ్రహ్మసముద్రం మండలంలో రైతుల పొలాలలోవున్న వ్యవసాయ మోటర్‌ల కేబుల్,స్టాటర్‌లు పలుసార్లు తొంగతనాలు జరిగాయని బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన గొల్ల రాజు తన వ్యవసాయక్షేత్రంలోని కేబుల్ దొంగతనం జరిగినట్టు తెలిపారు ఇప్పటికైనా పోలీసులు కేబుల్,స్టాటర్‌ల దొంగలను పట్టుకొని రైతులను అదుకోవాలని తెలియజేశారు

## స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న ఎంయల్‌హెచ్‌పి సల్మా

**బ్రహ్మసముద్రం జూలై 17 ప్రభాతవార్త,** : స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 కార్యక్రమంపై యస్‌కొండాపురం గ్రామ సచివాలయంలో సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్లు, గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమంలో యంయల్‌హెచ్‌పి సల్మా,పంచాయితీ కార్యదర్శి అనిత మాట్లాడుతూ కార్యక్రమం ద్వారా ప్రజలు గ్రామాన్ని ఇంటి పరిసరాలలో స్వచ్ఛంగావుంచుకోవాలని గ్రామం స్వచ్ఛంగావుటే ప్రజలకు అంటువ్యాదులు ప్రబలకుండా వుంటాని ప్రజలకు సూచించారు గ్రామాలలో వర్షాకాలం కావున గ్రామంలో నీరునిలవకుండా చూడాలని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు,వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోపించిన పారిశుద్ధ్యం... వ్యాధులకు నిలయం



మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త

**డి.హిరేహాళ్ జులై 17 ప్రభాతవార్త** : గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడంతో వ్యాధులకు నిలయంగా మారుతున్నాయి. ఇది సీజనల్ వ్యాధుల సమయం కావడం పల్లెల్లో పేరుకుపోయిన పారిశుద్ధ్యం ప్రజలకు శాపంగా మారుతోంది. ఇంకేముంది జనం వివిధ రోగాల బారిన పడి నయం చేసుకోవడం కోసం ఆసుపత్రుల చుట్టూ తిరిగి తమ వద్ద ఉన్న కాస్త సొమ్ము డాక్టర్లకు సమర్పించుకోక తప్పదు. ఈసమస్య డి.హిరేహాళ్ మండలంలోని 16 పంచాయతీల్లో నెలకొంది. ఈ దుస్థితి ఎందుకు నెలకొందంటే పారిశుద్ధ్య కార్మికులకు పంచాయతీల నుండి జీతాలు చెల్లించ నందునే ఈ పరిస్థితి చోటు చేసుకుంది. మండల పరిధిలోని మురడి, హులికల్లు, మదేనహళ్ళి, ఓబుళాపురం, ఎం.హనుమాపురం తదితర గ్రామాల్లో పారిశుద్ధ్యం ముందుకు కదలక కాలువల్లో పేరుకు పోయింది. వర్షాలు కురిస్తే కాలువల్లో నుండి ఒక్క సారిగా మురుగుతో కూడిన చెత్త, నీరు జనావసాల్లోకి చేరుతుంది. ప్రజలు రోగాల బారిన పడక తప్పదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పారిశుద్ధ్యంను ఎందుకు తొలగించడం లేదని ప్రజలు సచివాలయ కార్యదర్శులను విచారిస్తే పంచాయతీలకు నిధులలేమి అన్న సమాదానం వినిపిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం నుండి పంచాయతీలకు రావాల్సిన నిధులు రాక పోవడంతోనే ఇలాంటి దుస్థితి నెలకొందని పలువురు సర్పంచిలు నిరుత్సాహం వ్యక్త పరుస్తున్నారు. ఈ ప్రాంతంలోని పంచాయతీలు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకుని సొంత ఆదాయం సృష్టించుకోవడంపై సమాలోచనలు చేకపోవడం కూడా తప్పిదమని పలువురు అనుభజ్ఞులు, విద్యావంతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీల్లో సంపద సృష్టికి ప్రభుత్వం సచివాలయ కార్యదర్శులు, సర్పంచిలకు శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తే నిధుల లేమిని అధిగమించి పంచాయతీల్లో కాస్తంత అభివృద్దిని సాధించవచ్చన్న అభిప్రాయం పలువురు వ్యక్త పరుస్తున్నారు. ప్రభుత్వం ప్రజల ముంగిటకే వైద్య సదుపాయం కల్పించినా పారిశుద్ధ్యం నివారించకపోతే దోములు ప్రభలి ప్రజలకు సీజనల్ వ్యాధులు తప్పవని మండల పరిధిలోని పలు గ్రామాలకు చెంది అన్ని సామాజిక వర్గాల ప్రజలు వాపోతున్నారు. సంబందిత శాఖల అధికారులు వెంటనే గ్రాల్లో ప్రారిశుద్ధ్య పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రైతులకు న్యాయం చేయాలి... రైతు సంఘం సభ్యులు



తహశీల్దారుకు వినతి పత్రం ఇస్తున్న రైతు సంఘం సభ్యులు

**డి.హిరేహాళ్ జులై 17 ప్రభాతవార్త** : నాసిరకం పత్తి విత్తనాలు సరఫరా చేసిన వ్యాపారులపై చట్ట పరమైన చర్యలు చేపట్టి నష్ట పోయిన రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు మల్లికార్జున ఆధ్వర్యంలో తహశిల్దరు ఈశ్వర్‌రెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం జాజరకల్లు గ్రామంలో రైతు సంఘం సభ్యులు రైతులతో కలసి పత్తి పంట పొలాలను సందర్శించి అనంతరం రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని తహశిల్దారుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాసిరకం పత్తి విత్తనంతో పంట సాగు చేయడంవల్ల దిగుబడిలేక ఎకరాకు రూ.40వేల నుండి రూ.60వేల వరకు నష్ట పోయారని తహశిల్దారుకు వివరించారు. అధికారులు రైతుల పత్తి పంటను సందర్శించి నష్ట పోయిన అన్నదాతలతో చర్చించి వారికి తగిన న్యాయం చేయాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇందులో ప్రకాష్, బసవరెడ్డి, పరసప్ప, రాజు, ఈశ్వర, కామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్యమ్మ దేవాలయంలో ప్రత్యేకపూజలు



ప్రత్యేక అలంకరణలో సత్యమ్మదేవి



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూలై 17 ప్రభాతవార్త** : మండలం లోని మామిడిమాకులపల్లి సమీపంలో వెలసిన శ్రీసత్యమ్మ దేవతకు సోమవారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ప్రతిఏటా అమ్మవారి జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మామిడిమాకులపల్లి సత్యమ్మ దేవతకు అర్చకులు ఉదయం అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో సత్యమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి, మామిడిమాకులపల్లి గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోడిపల్లి సచివాలయం ముట్టడి

**లేపాక్షి, జూలై 17 ప్రభాతవార్త** : మండలంలోని కోడిపల్లి గ్రామం డ్రైనేజి వ్యవస్థ లేకుండా రోడ్లపై నీరు నిల్వవుండడంతో గత నాలుగు క్రితం బిజెపి మండల అధ్యక్షులు బద్రి సందర్శించారు. సచివాలయం సిబ్బందికి సోమవారం లోగా శుభ్రం చేయకపోతే సచివాలయం ముట్టడిస్తామని చెప్పడంతో సోమవారం సచివాలయం వద్దకు వెళ్లి సచివాలయం ముట్టడికి వెళ్లగా సచివాలయం అధికారులు మాకు నాలుగు రోజుల గడువు కోరడంతో నాలుగు రోజుల్లో శుభ్రం చేయకపోతే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని సచివాలయం సిబ్బందికి బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ ఇన్‌చార్జ్ నాగరాజు, పంచాయతీ వార్డు మెంబర్లు వెంకటరామిరెడ్డి, కిరణ్‌కుమార్, జిల్లా ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు బాబుప్రసాద్, కిసాన్‌మోర్చా మండల అధ్యక్షులు నాగభూషణం, మండల ఉపాధ్యక్షులు ఎం.అరవింద్, ఎంపిటిసి ప్రకాష్, గంగాధర్, యువమోర్చా కార్యదర్శి రాజు, గంగాధరప్ప, జైరామప్ప, గ్రామస్తులు నారాయణప్ప, సీనప్ప, తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో రైతు మృతి



షాక్ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన రైతు

**బెలుగుప్ప, జులై 17 ప్రభాతవార్త** : మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో సోమవారం బోయ వన్నూరుస్వామికి కరెంట్‌షాక్ తగలడం వల్ల మృతి చెందాడని, అతని భార్య లక్ష్మిదేవి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాల మేరకు.. రైతు తోటలోకి వెళ్లినప్పుడు గాలి వాన రావడం వల్ల స్టార్టర్ వైర్లుకిందికి పడటంతో రైతు నడుచుకుంటూ వెళ్తుండగా భూమిపై ఉన్న వైర్లు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మండల విద్యుత్ అధికారి గంగాధర్, ఎస్ఐ రామకృష్ణయ్యలు పేర్కొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయండి

### - ఉన్నం హనుమంతరాయ చౌదరి



జెసికి వినతిపత్రం అందజేస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, జులై 17 ప్రభాతవార్త** : హంద్రీనీవా భూ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు 2013 చట్టం ప్రకారం వడ్డీతో సహా చెల్లించాలని ప్రభుత్వాన్ని కళ్యాణదుర్గం మాజీ శాసనసభ్యులు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, ఉన్నం యువనేత మారుతి చౌదరి టీడీపీ నాయకులు డిమాండ్ చేస్తూరైతుల పక్షాన తెలుగుదేశం పార్టీ తరపున అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌కి విజ్ఞాపన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్జి శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, అక్కమ్మగార్ల మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందప్ప, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకులు బాలలోకేష్, సునీల్, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాలు ఇచ్చారే కానీ...

### - స్థలాలే లేకుండా చేశారు



తహశల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జులై 17, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన కొత్తచెరువులో నవరత్నాలు అందరికీ ఇళ్ళు పథకం క్రింద అర్హులైన తమకు ఇంటి పట్టాలు ఇచ్చారే కానీ స్థలాలే లేకుండా చేశారని హెచ్‌ఆర్‌సిసిఐ వర్కింగ్ ప్రసిడెంట్ వడ్డె పాపన్న ఆధ్వర్యంలో పలువురు తహశీల్దార్ రామాంజినేయులు రెడ్డికి ఫిర్యాదు చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం నందు జరిగిన స్పందన కార్యక్రమంలో నందు పలువురు లబ్ధిదారులతో కలిసి తమకు 392 సర్వే నెంబర్ నందు పట్టాలు ఇవ్వడం జరిగింది, లే ఔట్ నందు 209 ప్లాట్లు ఉండగా ఉన్న ప్లాట్ల కంటే ఎక్కు ప్లాట్ల నెంబర్లు రాసి పట్టాలు ఇచ్చారని, ప్లాట్లే లేకుడా నెంబర్‌లు ఇచ్చి పట్టాలు ఇవ్వడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ విషయమై ఎన్నిమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్పందించడం లేదని, అర్హులైన తమకు మరో పట్టా రాకుండా, ఉన్న పట్టాలకు ప్లాట్లు లేకుండా చేయడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యలను వెంటనే పరిష్కరించి ప్లాట్లు కేటాయించాల్సిందిగా తహశీల్దార్‌కు మొరపెట్టుకున్నారు. కాంగ్రెస్ నాయకులు బెల్లం నజీర్, పట్టాలు పొందిన లబ్ధిదారులు ఫక్రొద్దీన్, ఆంజినేయులు, షక్షావలి, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుజాబితా పక్కాగా ఉండేలా చూడండి



అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జులై 17, ప్రభాతవార్త** : బిఎల్ఓలు 2024 ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటరు జాబితా పక్కాగా ఉండేలాచూడాలని కొత్తచెరువు మండల తాహాశీల్దార్ రామాంజినేయ రెడ్డి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తచెరువులోని తహశీల్దార్ కార్యాలయం నందు అఖిల పక్ష నాయకులతో ఓటరుజాబితా తయారీపై సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా కొత్తచెరువు మండల వ్యాప్తంగా 38 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, ఈ బూత్‌లలో జులై 21 నుండి ఆగస్టు 21వ తేది వరకు ఓటరుజాబితాలో చేర్పులు, మార్పులు, సవరణలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ అప్పటికప్పుడే ఓటరుగానమోదుచేసుకోవాలని, 17 సంవత్సరాలు పూర్తయిన వారినికూడా నమోదు చేసుకొని వారికి 18 సంవత్సరాలు నిండగానే ఓటు హక్కు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు పాల్గొనరాదని, పార్టీల వారిగా నిర్ణయించి అఖిలపక్ష నాయకులు మాత్రమే వెంట వెళ్ళవచ్చని సూచించారు. నివేదిక పూర్తయిన తరువాత ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉంటే మరోసారి సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పాస్‌పోర్టు, ఆర్‌టిఓ కార్యాలయాలను ఏర్పాటుచేయండి

### - వారపుసంతకుప్రత్యేక స్థలంకేటాయించండి

### - తెదేపా మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్‌రఫి



జిల్లాకలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న మహమ్మద్ రఫి

**పుట్టపర్తిరూరల్, జులై 17, ప్రభాతవార్త** : శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో పాస్‌పోర్టు సేవా కేంద్రం, ఆర్‌టిఓ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ విభాగం కార్యదర్శి మహమ్మద్ రఫి జిల్లాకలెక్టర్ పి.అరుణ్ బాబును కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్‌ను కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి సంవత్సరం పూర్తయినప్పటికీ ఇప్పటివరకు పాస్‌పోర్టు సేవాకేంద్రం, ఆర్‌టిఓ కార్యాలయాలులేకపోవడం విచారకరమన్నారు. అలాగే పుట్టపర్తిపట్టణంలో చిత్రావతి బ్రిడ్జి సమీపంలో, ఎనుములపల్లి సమీపంలో రోడ్డు ప్రక్కనే వారపు సంతలు నిర్వహించడం జరుగుతోందని, తద్వారా రోడ్డుపైవెళ్ళే వాహనాల పొగ, దుమ్ముదూళి కూరగాయలపైపడి ప్రజల అనారోగ్యంపాలౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రజల సౌకర్యార్థం వారపు సంత నిర్వహించేందుకు ప్రత్యేకస్థలాన్ని కేటాయించి ప్రజలు అనారోగ్యం పాలుకాకుండా కాపాడాలన్నారు. అలాగే దేశవిదేశీభక్తులు పుట్టపర్తివిచ్చేస్తున్నందున ప్రధానరహదారులు కావడంతోయాత్రికులు ట్రాఫిక్ సమస్యలవల్ల అసౌకర్యానికి గురౌతుంటారన్నారు. కావున ఎటువంటి ఇబ్బందిలేకుండా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా స్థలాన్నికేటాయించాలని కోరడం జరిగిందన్నారు.

## నేడు జగనన్న తోడు 7వ విడత మంజూరు

**పుట్టపర్తిరూరల్, జులై 17, ప్రభాతవార్త** : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగన్న తోడు రుణాల మంజూరు, లబ్ధిదారులకు వడ్డీ రాయితీ జమ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ప్రారంభిస్తారని, సదరు కార్యక్రమంలో శ్రీసత్యసాయి జిఅల్ల కేంద్రంలో కలెక్టరేట్ నందు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించి జిల్లాలోని లబ్దిదారులకు మెగాచెక్‌ను పంపిణీచేయడం జరుగుతుందని డిఆర్‌డిఎ పిడి నరసయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో 32 మండలాలు, 5 కార్పోరేషన్/మున్సిపాలిటీలలో 19,546మంది లబ్ధిదారులకు గాను 21.05 కోట్ల రూపాయలను రుణంగా, 43.20 లక్షలను గతంలో రుణాలు పొంది చెల్లించిన వారి ఖాతాలకు ప్రభుత్వమే వడ్డీ జమ చేస్తుందని తెలియజేశారు. ఈ మొత్తం 21.48 కోట్ల మెగా చెక్‌ను కలెక్టర్ లబ్దిదారులకు అందించనున్నట్లు తెలియజేశారు.

# రీలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా



దీపికావేణు దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

**హిందూపురం, జూలై 17 ప్రభాతవార్త** : పట్టు శిల్క్ రీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని హిందూపురం వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. సోమవారం పట్టుగూళ్ల మార్కెట్‌లో శిల్క్ రీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి దీపికావేణు దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం అందచేశారు. అనంతరం దీపికావేణు మాట్లాడుతూ సడ్లపల్లి వద్ద ప్రభుత్వం కేటాయించిన 8.12 ఎకరాల స్థలాన్ని రీలర్లకు చెందేవిధంగా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా రెండు సంవత్సరాల ఇన్సెంటివ్ ఫండ్ అందలేలా కృషి చేస్తానని, అదేవిధంగా రీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేవిధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతానన్నారు. ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, పట్టురీలర్లు పాల్గొన్నారు.

## న్యాయవాది జన్మదిన వేడుకలు



జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న న్యాయవాది రామచంద్రారెడ్డి

**హిందూపురం టౌన్, జూలై 17 ప్రభాతవార్త** : సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్‌ను రామచంద్రారెడ్డి కట్ చేసి తోటి న్యాయవాదులకు పంచారు. ఈసందర్భంగా పలువురు న్యాయవాదులు రామచంద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు





ప్రత్యేక అలంకరణలో అమ్మవారు ,పూజల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

**హిందూపురం, జూలై 17 ప్రభాతవార్త** : పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి అమ్మవారి ఆలయం, శ్రీచౌడేశ్వరిఆలయం, కంసలపేటలోని చౌడేశ్వరిదేవి ఆలయంలో సోమవారం శ్రీచౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. చౌడేశ్వరిదేవి జయంతిని పురస్కరించుకుని భక్తులు పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. చౌడేశ్వరిదేవి జయంతి సందర్భంగా ముద్దిరెడ్డిపల్లిలోని అమ్మవారి ఆలయంలో జరిగిన పూజల్లో టిడిపి నాయకులు కొల్లకుంట అంజనప్ప, డిఇ రమేష్, పాల్గొన్నారు.

## త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన రితిక

**హిందూపురం టౌన్, జూలై 17 ప్రభాతవార్త** : పట్టణంలోని శ్రీవాసవివిన్నర్స్ విద్యార్థిని రితిక రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైంది. సోమవారం ఎంజిఎం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి త్రోబాల్ పోటీల్లో రితిక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని వాసవివిన్నర్స్ పాఠశాల కమిటీ తెలిపింది. ఈ మేరకు ఈ నెల 23వతేదీన గుంటూరు జిల్లా తెనాలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో రితిక పాల్గొననుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని ఎస్‌డిజిఎస్ కార్యదర్శి బైసాని రాంప్రసాద్, దాసా గంగాధర్, నందకిషోర్, చంద్రమోహన్, ఉమేష్, రాజన్న, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పలువురు అభినందించారు.

## వైకెపి అవినీతిపై చర్యలు తీసుకోండి

**కొత్తచెరువు,జులై 17, ప్రభాతవార్త** : మండల పరిధిలోని కేశాపురం గ్రామంలో స్నేహలత గ్రామైక్య సంఘంలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామసులు జిల్లా కలెకర్ పి.అరుణ్‌బాబును కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్పందన కార్యక్రమం నందు కలెక్టర్ ఫిర్యాదు అందించినట్లు తెలియజేశారు. దీనిపై వెంటనే స్పందించిన కలెక్టర్ డిఆర్‌డిఎ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్యకు బదలాయించి వెంటనే పరిష్కరించాలనిఆదేశించారు. ఈ విషయమై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా ఆనిమేటర్లు, సిసిలపై దాదాపు 10 లక్షల మేర అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తాము తీసుకున్న రుణాలుచెల్లించిట్లు తమ పుస్తకాలలో నమోదు చేశారే కానీ, బ్యాంకుకు సదరు సొమ్ము చెల్లించకుండా స్వాహా చేశారని వారు ఆరోపించారు. అంతేకాకుండా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు సైతం తమకు అందడం లేదని, తమ రుణాన్ని పూర్తిగా చెల్లిస్తేనే ఆ ఫలాలు దక్కుతాయని చెబుతున్నారని అయితే తాము కాయకష్టం చేసిన రుణాలు చెల్లించినప్పటికీ సదరు ఫలితాన్ని మాత్రం అవినీతి పరుల కారణంగా పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీనిపై పూర్తి స్థాయిలో విచారించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

## 31న ఉరవకొండ నుండి అరుణాచలానికి ప్రత్యేక లగ్జరీ బస్సు

### - తిరుగు ప్రయాణంలో కాణిపాక క్షేత్ర దర్శన అవకాశం

**ఉరవకొండ, జూలై 17 ప్రభాతవార్త**

ఉరవకొండ ఆర్టీసీ డిపో నుండి ఈనెల 31వ తేదీన అరుణాచలానికి ప్రత్యేక లగ్జరీ బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ బాలాజీదయాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6 గంటలకు బస్సు ఉరవకొండ నుండి బయలు దేరుతుందని తిరుగు ప్రయాణంలో అరుణాచలం నుండి ఆగస్టు 1న సాయంత్రం ఉరవకొండ చేరుకొంటుందని మార్గ మధ్యంలో కాణిపాక క్షేత్ర సందర్శన అవకాశం కల్పిస్తున్నామన్నారు. రానుపోను చార్జీలు పెద్దలకు 1,570 రూపాయలు, పిల్లలకు 790 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని టికెట్లను ఆన్‌లైన్ ద్వారా (సర్వీసు నంబర్ 69810) బుక్ చేసుకోనవచ్చన్నారు. ఇతర వివరాలకై సెల్ నంబర్లు 99592 25861, 73828 64181లకు సంప్రదించాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో రాను-పోను టిక్కెట్లు ఒక్కసారే బుకింగ్ చేసుకుంటే రెండు టిక్కెట్ల మీద 10శాతం రాయితీ లభిస్తుందని డిపో మేనేజర్ వివరించారు.

# సంక్షేమం.. అభివృద్ధిని చూసి ఓర్వలేని చంద్రబాబు - ఎమ్మెల్యే సిద్దారెడ్డి


డ్రైనేజీ కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి


వృద్ధునితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి, జులై 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో అమలు అవుతున్న, సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని చూసి చంద్రబాబునాయుడు ఓర్వలేక పోతున్నారని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ఆరోపణలు గుప్పించారు. సోమవారం పట్టణంలోని 29వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి పాల్గొన్నారు. వార్డుల పరిధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి పరిష్కారం అయ్యే విధంగా చొరవ తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కరోనా విపత్కర పరిస్థితుల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజా సంక్షేమానికి వైకాపా ప్రభుత్వం పెద్ద పీట వేసిందని తెలిపారు. 33కిపైగా సంక్షేమ కార్యక్రమాలను అమలు పరిచామన్నారు. డిబిటి ద్వారా 2 లక్షల కోట్లకుపైగా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమా చేయడం జరిగిందన్నారు. గతంలో ఏనాడూ లేని విధంగా నాడునేడు కార్యక్రమం ద్వారా విద్యా, వైద్య కార్యక్రమానికి పెద్ద పీట వేశామన్నారు. ప్రజలు భాగుంటే ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నా యన్నారు. అనవస రంగా చంద్రబాబునాయుడు, ఆయన దత్త పుత్రుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని విమ ర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు. అంతకు ముందు ఎమ్మెల్యే వార్డు పరిధిలోకి రాగానే వైకాపా నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, మాజీ సమన్వయ కర్త ఇస్మాయిల్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి తప్పిపోయినా పట్టించుకోరా

## - లేపాక్షి గురుకులంలో విద్యార్థులకు భద్రత కరువు - గురుకుల విద్యాలయంపై విమర్శలు - తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు


అర్ధరాత్రి పాఠశాల గేట్లు తెరిచివుంచిన దృశ్యం


ఇంత జరిగినా నిర్లక్ష్యంగా గేటు బయట వున్న విద్యార్థులు


పోలీసుస్టేషన్‌లో విద్యార్థిని అప్పగిస్తున్న డ్రైవర్ సురేష్

లేపాక్షి, జులై 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షి మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఆదివారం సాయంత్రం ఓ విద్యార్థి బయటకు వెళ్లినా కనీసం పోలీసులకు సమాచారం ఇవ్వకపో వడంతో పిల్లల తల్లిదండ్రులు ఇంత నిర్లక్ష్యమా అని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. రెండు రోజుల క్రితం ముది గుబ్బ మండలం నాగాలగుబ్బల గ్రామానికి చెందిన బి.షామీర్ కుమారుడు బి.షాజాహాన్ ఈ ఏడాది 5వతరగతిలో లేపాక్షి గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందాడు. అయితే ఆదివారం రాత్రి పాఠశాల నుండి బయటకు వెళ్లి కాలినడకన చిలమత్తూరు మండలం అటవీ ప్రాంతంలో సోమవారం ఉదయం కనుమ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో ఏడుస్తూ దిక్కుతోచని స్థితిలో రోడ్డు పక్కన వున్నాడు. చిలమత్తూరు నుండి దేమకేతేపల్లి వైపు ఓ ప్రైవేటు స్కూల్ బస్సు వెళుతుండగా ఏడుస్తున్న విద్యార్థిని గమనించిన డ్రైవర్ బస్సు ఆపి విద్యార్థినిని బస్సులో ఎక్కించుకుని చిలమత్తూరు పోలీసులకు అప్పగించారు. విద్యార్థి అదృశ్యమై రెండు రోజులు అవుతున్నా కూతవేటు దూరంలో వున్న పోలీసుస్టేషన్‌లో పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు చేయకుండా నిర్లక్ష్యం వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వక్తం చేస్తున్నారు. పగటి పూట రెండు గేట్లకు తాళాలు వేసి అర్ధరాత్రి పూట మాత్రం గేట్లు తెరవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తోందని తెలుస్తోంది. అయితే స్థానికంగా వుండి విద్యార్థుల పట్ల బాధ్యతగా నడుచుకోవాల్సిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది పట్టణ ప్రాంతాల్లో నివాసం వుండడంతో విద్యార్థుల భద్రత పట్ల తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. ఈ ప్రిన్సిపాల్ బాధ్యతలు తీసుకున్నప్పటి నుండి చాలా మార్లు విద్యార్థులు అదృశ్యం అవడం తల్లిదండ్రులకు కూడా ఆ విషయాలు తెలపకపోవడంతో గతంలో ఎన్నో మార్లు పోలీసులే దిక్కు అయ్యారు. శ్రీసత్యసాయి జిల్లాకే ఎంజెపిఏపి గురు కుల విద్యాలయాల కన్వీనర్‌గా విధులు నిర్వర్తి ంచే పాఠశాలలోనే ఇంత నిర్లక్ష్యం వుంటే మిగిలిన గురుకుల విద్యాల యాల్లో ఎలా వుంటుందో దీన్ని బట్టి తెలు స్తుంది. అయితే అర్ధరాత్రి ఓ విద్యార్థి నడుచుకుంటూ దిక్కు తోచని స్థితిలో బిక్కుబిక్కుమంటూ రాత్రంతా అడవి లోనే వుండడం పట్ల తీవ్ర విమ ర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాన్ని లేపాక్షి ఎస్ఐ అహమ్మద్ దృష్టికి తీసుకె ళ్లగా గురుకుల పాఠశాలలో విద్యార్థి అదృశ్యంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని, తల్లిదండ్రులు కూడా ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్ ప్రసాద్‌ను వివరణ కోరడానికి ప్రయత్నించగా పాఠశాలలో లేకపో వడమే కాకుండా ఫోనులో కూడా సమాచారం ఇవ్వలేక పోయారు.

**విద్యార్థిని తల్లిదండ్రులకు అప్పగించారు - హిందూపురం రూరల్ సిఐ వేణుగోపాల్ :** విద్యార్థి అదృశ్యంపై ఎలాంటి ఫిర్యాదులు చిలమత్తూరు, లేపాక్షి పోలీసుస్టేషన్లకు అందలేదని, ఓ ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైవర్ విద్యార్థిని చిలమత్తూరు పోలీసుస్టేషన్‌లో అప్పగించి మాకు సమాచారం ఇచ్చారన్నారు. విద్యార్థి వివరాల ఆధారంగా గురుకుల పాఠశాల సిబ్బందికి, వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి అప్పగించామన్నారు.

# మడకశిర నియోజకవర్గంలో అన్ని చెరువులకు సాగు నీరు అందిస్తాం

## - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి


గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అమరాపురం,జులై 17,ప్రభాతవార్త: మడకశిర నియోజవర్గంలోని అన్ని చెరువులకు సాగు నీరు అందించడమే ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పే స్వామి పేర్కొన్నారు.మండల కేంద్రంమైన అమరాపురం నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు వక్కలిక కార్పోరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని విచ్చేశారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి ఆ కుటుంబా నికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.అమరాపురం మండలం లోని ప్రతి చెరువుకు సాగు నీరు అందియడానికి కృషి చేస్తానని వచ్చే ఎన్నికల లోపు చెరువులకు నీరు అందించడమే లక్ష్యమన్నారు.మడకశిర బ్రాంచ్ బైపాస్ కేనాల్ ద్వారా సాగు నీరు అందించడానికి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అమోదించడంతో ప్రస్తుతం కార్యచరనలో ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబానికి చేయుతనందించాలనే లక్ష్యంతో కృషి చూస్తున్నట్లు సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతీకోవాలని కోరారు.రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరల ఆశార్వదించాని ఆయన కోరారు.ప్రజలకు అన్ని విధాల సేవ చేస్తున్న జగన్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం నందు ఎంపిడిఓ మునిస్వామి,వ్యవసాయ అధికారి మంజునాథ్,హౌసింగ్ ఏఈ గణేష్,గ్రామ కార్యదర్శి భాస్కర్,వెలుగు ఎపిఎం తిప్పన్న,వెలుగు సీసీ సన్నప్ప, జడ్పిటిసి స్వారక్క నరసిం హమూర్తి, ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, రంజిత్ కుమార్,మండల జెసిఎస్ కన్వీ నర్ కెంకెర శ్రీనివా సరెడ్డి, రాజశేఖర్, సిఏసిఎస్ అధ్యక్షులు చిక్కన్న,ఎంపిటిసి నాగభూషన్ ,వైకాపా నాయకులు త్రిలోక్ నాథ్, సిద్ధప్ప, నారాయణ, జె.కె.మూర్తి,లాయర్ సురేష్, డైరెక్టర్లు చిక్కన్న, శివకుమార్, ఆగ్రహారం రాజు,గాదీరప్ప, సీనియర్ నాయ కుడు పెలుబండ ప్రసాద్, కెంచప్ప, డిలర్లు, శివకుమార్,మంజు ,ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, తిప్పేస్వామి, ఉదుగూరు శివ,అంబరీష్ బాబు, సురేష్, శివరం మంజునాథ్, డిలర్ దిప్పేస్వా మి,గ్రామ కార్యదర్శి ఉషా,వెల్ఫేర్ అసి స్టెంట్ శివన్నలతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొ న్నారు.ఎస్ఐ వె ంకటేశ్వర్లు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# యువతకు ఉపాది పేరిట జగన్మోసం - కాలవ విమర్శ


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

రాయదుర్గం,జూలై 17,ప్రభాతవార్త: ఎన్నికల ముందు యువతకు పెద్ద ఎత్తున ఉపాది అవకాశాలు కల్పిస్తామని నమ్మించిన జగన్మోహన్‌రెడ్డి నిలువున మోసం చేశారని మాజీ మంత్రి,టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు.సోమవారం ఉదయం రాయదుర్గం టీడీపీ పార్టీ కార్యాలయంలో మాషన్ రాయలసీమ పోస్టర్‌ను విడుదల చేశారు.అనంతరం తెలుగు యువత కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు.నాలెగేళ్లలో దారుణంగా మోసపోయిన నిరుద్యోగ యువతి,యువకులు సీఎం జగన్‌పై తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.నిరంకుస పాలన వల్ల రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు రావడం లేదని తద్వారా ఉపాధి అవకాశాలు కోల్పోతున్నామని యువకులు ఆందోళన చెందుతున్నారన్నారు.జాబు రావాలంటే మళ్లి బాబు రావాలనే నినాధంతో యువతను జాగృత పరచాలన్నారు.టీడీపీ ప్రభుత్వంలో ప్రవేట్,ప్రభుత్వ కంగాలలో 6.50 లక్షల పై చిలుకు ఉద్యోగాల ను కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని గుర్తు చేశారు.రాష్ట్రనికి పెట్టుబడులు,పరిశ్రమలు రావాలన్న రాష్ట్ర బాగుపడాలన్న ఒక్క టీడీపీ పార్టీతోనే సాధ్యం అని ఉద్ఘోదించారు.వచ్చే ఎన్నకల్లో టీడీపీ పార్టీని ఆధికారంలోకి తీసురావండంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు .యువతలను చైతన్యం చేయ దంలో భాంగా రానున్న 30 రోజుల్లో నియోజక వర్గ వ్యప్తంగా 50 సమావేశాలు నిర్వహించాలని సూచించారు దగా పడ్డ యువతకు తెలు గుదేశం పార్టీ దన్నుగా నిలుస్తుందని నమ్మకాన్ని వారి లో కలిగించాలని కాలవ శ్రీని వాసులు పిలుపుని చ్చా రు.ఈ కార్యక్రమం లో జిల్లా అదికార ప్రతినిధి పోరాళ్ల పురు షోత్తం, పూజారి శివ,నియో జకవర్గ తెలు గు యువత అధ్యక్షులు గోనభావి రమేష్,కణేకల్లు మండల తెలుగు యువత అధ్యక్షులు బాయినేని నవిన్, నియోజకవర్గ కార్యని ర్వహక కార్యదర్శి దాసరి సత్తి,ముజ్జు, జలందర్ రెడ్డి,కురుబ నాగరాజు, సర్పంచ్ నాగరాజు,వేణు ప్రవీన్,అనిల్ చౌదరి,ఆర్బి వంక క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి వ్యక్తిగత నైపుణ్యం పెంచుకునేలా అవగాహన కల్పించండి

## - ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి


మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి

అనంతపురం సిటీ, జులై 17 ప్రభాతవార్త

రాబోయే కాలంలో దేశంలో మ్యానిఫ్యాక్షరింగ్ పరిశ్రమలు మరింత అభివృద్ధిచెందే అవకాశం ఉందని ప్రతి విద్యార్థి వ్యక్తిగత నైపుణ్యంపెంపొందించుకునే విధంగా అవగాహన కల్పించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి జెఎన్‌టియుఏలోని విసి కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ఉన్నత విద్యా మండల చైర్మన్ హేమచంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జెఎన్‌టియుఎ విసి రంగజనార్ధన్, రెక్టార్ విజయ్‌కుమార్, రిజిస్ట్రార్ శశిధర్, యూనివర్సిటీ డైరెక్టర్లు, అధ్యాపకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి మొదటి సంవత్సరం ఇంజినీరింగ్ నుంచే కెరీర్‌గైడెన్స్‌పై అవగాహన కల్పించా లన్నారు. అధ్యాపకులు సరికొత్త నాలెడ్జిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. జీవో నెంబర్ 22 ద్వారా యూనివర్సిటీల బోధన సిబ్బంది తమ ఆర్జిత సెలవులను నగదుగా మార్చుకోవడం, గత సర్వీసును ప్రమోషన్లలో పరిగ ణించేందుకు జీవో విడుదలైందన్నారు. విసి రంగ జనార్ధన్ మాట్లాడుతూ.. జీవో నెంబర్ 20ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం వల్ల అధ్యాపకులకు ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. జీవో 20 ద్వారా సర్వీసును పరిగణించిన అధ్యాపకులు ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమ చంద్రారెడ్డి, విసి రంగ జనార్ధన్‌లను సన్మానించారు. సమావేశంలో జెఎన్‌టియుఎ ప్రిన్సిపాల్ సత్యనారాయణతో పాటు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలసిన ట్రైనీ కలెక్టర్లు

శ్రీసత్యసాయిజిల్లా, జులై 17, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబును ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన ట్రైనీ కలెక్టర్‌ను సోమవారం మర్యాద పూర్వకంటా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి జిల్లా విశిష్టతలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఆల్ల సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్‌తో ట్రైనీ కలెక్టర్లు

# ఎస్కేయూ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్న దృశ్య మాలిక

















# కలెక్టర్‌ను కలిసిన వైకాపా ఇన్‌చార్జ్ దీపికావేణు


కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందచేస్తున్న దీపికావేణు

హిందూపురం టౌన్, జూలై 17 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును సోమవారం హిందూపురం వైకాపా ఇన్‌చార్జ్ దీపికావేణు, వేణురెడ్డిలు కలెక్టర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా హిందూ పురం నియోజక వర్గంలో అభివృద్ధి పనులు, సమస్యలపై దీపికావేణు, వేణురెడ్డిలు కలెక్టర్‌తో చర్చించారు.

# స్పందనలో 448 అర్జీలు

## -ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి -జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్


అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూలై 17 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్య క్రమంలో స్వీకరించే ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. సోమవాకం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జరిగిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ గాయత్రిదేవి, మెప్మా పిడి విజయలక్ష్మి, అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, ఎస్‌డిసి శంకరయ్య, తదితరులు ప్రజల నుండి 448 అర్జీలు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి ప్రజలు వివిధ సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం స్పందన, గ్రీవెన్స్ కార్యక్రమంలో స్వీకరించే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు




లేపాక్షి ఆలయాన్ని సందర్శిస్తున్న ట్రైనీ కలెక్టర్లు

లేపాక్షి, జులై 17 ప్రభాతవార్త

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర, వీరభద్రస్వామి ఆలయాన్ని సోమవారం 10 మంది ట్రైనీ కలెక్టర్లు సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనంరసిం హశర్మ, శ్రీనివాసులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయంలోని చవితి వినా యకుడు, ఏడు శిరస్సుల నాగేం ద్రుడు, అసంపూర్తిగా వున్న కళ్యాణమండపం, దేవాలయంలోని చవితివినాయకుడు, ఏడుశిరస్సుల నాగేంద్రుడ, అసంపూర్తి కళ్యాణమండపం, సీతమ్మ పాదం, నాట్య మండపం, అంతరిక్ష స్తంభం, ఆలయంలోని చిత్రాలు, శిల్పాలు తదితర ఆలయ చరిత్రను ఆలయ గైడును అడిగి తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు, దేవాలయశాఖ తరుపున వారికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు, లేపాక్షి ఎస్ఐ మునీర్‌అహ్మద్, రెవెన్యూ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

రాయదుర్గం, జూలై 17,ప్రభాతవార్త: రాయదుర్గం ప్రజల కొంగు బంగారం సుప్రసిద్ద చౌడేశ్వరి అమ్మ వారి దేవాలయంలో అమ్మవారి జయంతి వేడుకలు సందర్భంగా రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు శిరి సంపదలు,శుఖ శింతులు ప్రసాదించి ఆశీర్వదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారికి వోడి బియ్యం సమర్పించి ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మరియు వారి సతీమని జిల్లా రెడ్‌క్రాస్ చైర్‌సర్సన్ కాపు భారతి పూజ అనంతరం ఆలయ కమిటీ సభ్యులందరితో పాటు అన్న దాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.వేలాదిగా తరలి వచ్చిన భక్తులు అమ్మవారికి వోడి బియ్యం సమ ర్పించి మొక్కులు తీర్చుకోవడంతో పాటు ప్రతి ఒక్కరు అమ్మ వారి ప్రసాదం స్వీకరించడం జరిగింది,భక్తులందరికి ఎలాంటి అసౌకర్యం జరగకుండా అందరికీ ప్రసాదం అవదేల ఆలయ కమిటీ సభ్యులు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగింది.

# పోలీస్‌స్పందనకు 70 దరఖాస్తులు


స్పందనలో పిటిషన్లను స్వీకరిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జులై 17, ప్రభాతవార్త

శ్రీ న త్య సా యి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం నందు జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలు 70 పిటిషన్లను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రతి పిటిషనర్‌తో జిల్లా ఎస్‌పి ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు సావధానంగా విని వెంటనే పరిష్కరించాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు విద్యుత్ మీటర్లు ఇవ్వాలి

## - సీపీఎం నేతల డిమాండ్

అనంతపురం అర్బన్, జులై 17 ప్రభాతవార్త

రాజీవ్‌కాలనీ పంచాయితీ పరిధిలో నివశిస్తున్న పేద కుటుంబాలకు కరెంట్ మీటర్లు ఇవ్వాలని సీపీఎం పార్టీ ఒకటవ నగర కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు గుత్తి రోడ్డులో ఉన్న డీ 6 ఆఫీస్ దగ్గర ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం పార్టీ ఒకటవ నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా ప్రభుత్వ స్థలాల్లో పేదలు గుడిసెలు వేసుకుని నివశిస్తున్న వారికి కనీస సౌకర్యమైన కరెంటును సరఫరా చేయడం లేదని విమర్శించారు. దొంగ కరెంటును వాడడం ఇష్టం లేదని ఇంటికి కరెంటు మీటర్లు ఇస్తే కరెంటు బిల్లులుచెల్లిస్తామని పేదలు విన్నవించుకుంటున్న అధికారులలో చలనం లేనందున ఈ ధర్నా చేయాల్సి వస్తుందని తెలిపారు. పై అధికారులకు తెలియకుండా క్రింద ఉన్నటువంటి వారు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కోసం రాత్రి సమయాల్లో డిపిలు ఆఫ్ చేసి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారని తెలిపారు. అక్కడ నివసిస్తున్న ప్రజలు విష సర్పాలు, తేళ్ల పందులతో ఇబ్బందులు పడుతున్నారని, రాత్రి సమయాల్లో నివాసం ఉండడం కష్టంగా ఉందని కావున అధికారులు పేదలపట్ల దయవుంచి విద్యుత్ మీటర్లు ఇవ్వాలని కోరారు. ఈ ధర్నా కర్యాక్రమం సందర్భంగా ఏడితో ఫోన్‌లో మాట్లాడగా కాలనీలో నివాసం ఉన్నా వారి చిరునామాలను సేకరించి మీటర్లు ఇస్తామని, విద్యుత్ సరఫరాను కొనసాగిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర నాయకులు ప్రకాష్, మసూదు, వలీ, బాబు లక్ష్మినారాయణ, వరలక్ష్మి, ఇస్మాయిల్, కార్పెంటర్ శీన, ఫాతిమా, మాబున్నీ తదితరులు పాల్గొన్నారు.